**విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ అంశములపై నిర్ణయము కొరకు ది.25-04-2013న మధ్యాహ్నము గం.03.30ని.లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

1/1297- విజయవాడ నగరపాలక సంస్థ ఆవరణలో కౌన్సిల్ హాలుకు వెనుక భాగమున గల క్యాంటీన్ యొక్క లీజు కాలము ది.28-02-2013తో ముగిసినది. సదరు క్యాంటీన్ యొక్క లీజును మరియొక 3 సం.ల కాలమునకు పొడిగించవలసినదిగాను అద్దె 33 1/3% పెంచవలసినదిగాను సదరు క్యాంటీన్ లీజుదారులైన శ్రీ టి. ఈశ్వరరావు మరియు వి.కోటేశ్వరరావు గార్లు కోరియున్నారు.

మొదటిసారిగా క్యాంటీన్‌ను లీజుకు ఇచ్చినప్పుడు వంటగది నిమిత్తం ఏర్పాటు చేసిన 288 చ.అ.ల షెడ్డును ది.01-03-2007 నుండి నెలసరి అద్దె రూ.2,060/-లు మరియు గుడ్‌విల్ మొత్తము రూ.10,000/-లు చెల్లించు పద్ధతి పై ఒక సంవత్సర కాలమునకు లీజుకు కేటాయించబడినది. తదుపరి అదే అద్దెపై ది.01-03-2008 నుండి 28-02-2010 వరకు లీజు పొడిగించబడినది.

తదుపరి నెలసరి అద్దె రూ.2,060/-లపై 33 1/3% అద్దె పెంపుదల చేసి రూ.2,747/-ల అద్దె చెల్లింపుపై మరియొక 3 సం.ల కాలమునకు అనగా ది.01-03-2010 నుండి 28-02-2013 వరకు స్థాయి సంఘము వారి తీర్మానము నెం.506, తేది.15-03-2010 ప్రకారము లీజు కాలము పొడిగించబడినది. తదుపరి కాలములో షుమారు 738 చ.అ.ల స్థలము నందు షెడ్డు నిర్మాణము జరిగి లీజుదారులు ఉపయోగించుకొనుచున్నారు.

కావున ప్రస్తుతము క్యాంటీన్ యొక్క పూర్తి విస్తీర్ణము 1026.02 చ.అ.లుగా ఉన్నందున మార్కెట్ విలువలను పరిగణలోనికి తీసుకొనుచూ చ.అ.నకు అద్దె రూ.10.97/-పైసలు చొప్పున క్యాంటీన్ యొక్క అద్దె రూ.11,255/-లుగా నిర్ణయించుచూ, మొత్తము లీజుకాలము 6 సం.లు మాత్రమే అయినందున ప్రభుత్వ ఉత్తర్వుల నెం.791, తేది.01-07-2002 ప్రకారము లీజు కాలమును మరియొక 3 సం.ల కాలమునకు అనగా ది.01-03-2013 నుండి 28-02-2016 వరకు పొడిగించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుతూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఎన్1-1082/2002)

2/1298- ది.02-12-2012 తేది గల తమ లేఖ నందు బ్రాంచ్ మేనేజర్, ఇండియన్ బ్యాంక్, విజయవాడ మెయిన్ బ్రాంచ్ వారు కాళేశ్వరరావు మార్కెట్ నందు షాపు నెం.1 ప్రక్కన గల 7 x 7 చ.అ.ల ఖాళీ స్థలమును వారి బ్యాంక్ యొక్క ఏ.టి.యం. (ATM) ను ఏర్పాటు చేయు నిమిత్తం కేటాయించవలసినదిగా కోరియున్నారు.

సదరు అభ్యర్ధన మేరకు న్యూ కాళేశ్వరరావు జనరల్ మార్కెట్‌లోని షాపు నెం.1 ప్రక్కన గల 7 x7 (49) చ.అ.ల స్థలమును ప్రజల సౌకర్యార్ధం ATMను ఏర్పాటు చేసుకొనుటకుగాను ఇండియన్ బ్యాంక్ వారికి నెలసరి అద్దె రూ.6,000/-లు చెల్లించు పద్ధతిపై స్వాధీనము చేసిన తేది నుండి 1 సంవత్సర కాలమునకు లీజుకు కేటాయించడమైనది. బ్యాంక్ వారు సెక్యూరిటీ డిపాజిట్ నిమిత్తం రూ.36,000/-లు చెల్లించియున్నారు.

కావున HMC Act 1965 సెక్షన్ 148 ననుసరించి న్యూ కాళేశ్వరరావు జనరల్ మార్కెట్‌లోని షాపు నెం.1 ప్రక్కన గల 7 x7 (49) చ.అ.ల స్థలమును ఇండియన్ బ్యాంక్ వారికి కేటాయించుచూ ఆఫీసు వారు తీసుకొన్న చర్యను రాటిఫై చేయవలసినదిగా స్థాయీ సంఘము వారిని కోరుతూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఎన్.1-109735/2013)

3/1299- శ్రీ ఫాదర్ థామస్ కోషీ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు, నవజీవన్ బాల భవన్ సొసైటీ, విజయవాడ తమ దరఖాస్తు నందు నవజీవన్ బాల భవన్ సొసైటీ వీధి బాలల సంరక్షణ మరియు పునరావాసము కల్పించుట మొదలగు కార్య కలాపములు నిర్వహించుచున్న సంస్థయని వారికి అసెస్మెంటు నెం.15610ఏ, 15611, 12424, 12912గా గల భవనములకు ఇంటి పన్ను మినహాయించవలసినదిగా కోరినారు. వారు సదరు ఆస్థులకు ది.30-9-2012 వరకు యింటి పన్ను బకాయి లేకుండా చెల్లించినారు.

అందుపై వార్డు నెం.23 నందు బావాజి పేట, ఆంధ్ర రత్న రోడ్‌లో గ్రౌండు మరియు మొదటి అంతస్తు ఆర్.సి.సి భవనమునకు రెండు అసెస్మెంట్లు కలవు. అవి వరుసగా నెం.15611 (పాతది), 113675 (కొత్తది) మరియు అసెస్మెంటు నెం.15610ఏ (పాతది) 113674 (కొత్తది) గా గల ఆస్తికి అర్ధ సంవత్సరమునకు ఆస్తి పన్ను వరుసగా రూ.19,456/-లు మరియు రూ.16,760/-లు గా వున్నవి. ఈ భవనమునకు రెవ.ఎఫ్.టి.కె.ఎస్.పి.ఎ.సి.హెచ్. సొసైటి పేరుమీద కలవు.

మరియు వార్డు నెం.12ఏ బాప్టిస్టుపాలెం, నాడారు వీధినందు గ్రౌండు మరియు ఫస్టు ఫ్లోరు ఆర్.సి.సి భవనము అసెస్మెంటు నెం.12424 (పాతది), 104123 (కొత్తది)గా గల ఆస్తికి అర్ధ సంవత్సర పన్ను రూ.937/-లుగా మరియు అసెస్మెంటు నెం.12912 (పాతది) 100891 (కొత్తది) గా గల యిల్లు పూర్ణానందంపేట నందలి బత్తులవారి వీధినందు ఎ.సి.రేకుల యిల్లు నవజీవన్ బాల భవన్ సొసైటి పేరుతో కలదు.

పై భవనములు గల ఆస్థులన్నియు దాతృత్వ కార్యకలాపముల నిమిత్తము అనగా వీధి బాలల సంరక్షణ మరియు పునరావాసం నిమిత్తము వాడబడుచున్నందున మరియు సదరు వీధి బాలలనుండి ఎటువంటి ఫీజు వసూలు చేయకుండా ఆశ్రయము మరియు విద్య కల్పించుచున్నందున విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తింపబడిన యక్ట్ నెం.23/81 ననుసరించి, హెచ్.ఎం.సి. యాక్ట్.1955 నందలి సెక్షన్ 202 (1) (బి) ప్రకారము సాధారణ పన్ను మినహాయింపునకు అవకాశము వున్నందున ఈ క్రింది విధముగా జనరల్ టాక్స్ మినహాయింపు ఇవ్వవచ్చును.

| అసెస్మెంటు నెం. | అర్ధసం.నకు పన్ను రూ. | జనరల్ ట్యాక్స్ మినహాయింపు రూ. | సవరించిన పన్ను రూ. |
|---|---:|---:|---:|
| 15610A | 16760 | 7324 | 9436 |
| 15611 | 19456 | 8501 | 10955 |
| 12424 | 9374 | 4096 | 5278 |
| 12912 | 282 | 123 | 159 |

కావున పైన తెల్పిన విధముగా ఫాదర్ థామస్ కోషీ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు, నవజీవన్ బాల భవన్ సొసైటీ, విజయవాడ వారికి జనరల్ ట్యాక్స్ మినహాయింపు 10/2012 అర్ధ సంవత్సరము నుండి మంజూరు చేయుట కొరకు స్థాయీ సంఘం వారి ముందుంచుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.(Rc.A8-109522/2011)

4/1300- విజయవాడ నగరపాలక సంస్థ MSQ ప్రాజెక్టులను DBOOT విధానము ద్వారా ఈ క్రిందిది తెలిపిన పనులను చేపట్టుకు నిర్ణయించడమైనది.

1. DBOOT ప్రాతిపదికపై మునిసిపల్ వ్యర్థ పదార్థములను ఎరువులుగా తయారు చేయుటకై 100 మెట్రిక్ టన్నుల ప్లాంటు ఏర్పాటు చేయుట,
2. ప్రస్తుతమువున్న బయో మెథనైజేషన్ ప్లాంటును పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్య పద్ధతిపై (DBOOT) పునరుద్ధీకరణ చేయుట మరియు ఆధునీకరణ చేయుట,
3. DBOOT పద్ధతిపై కొబ్బరి బోండాల చిప్పల సేకరణ మరియు వాటి నుండి కొబ్బరి పీచు వంటి తయారీ ప్రక్రియను నగరపాలక సంస్థ చేపట్టుట మరియు
4. మునిసిపల్ ఘన వ్యర్థ పదార్థములను DBOOT పద్ధతిలో "Waste to energy" ఉత్పత్తి యంత్రాగారము ఏర్పాటు చేయుట గురించి.

ప్రస్తుత నగరపాలక సంస్థ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా సదరు పనులను పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్య పద్ధతిపై, పై తెలుపబడిన పనులను చేపట్టదలచినది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్య పద్ధతిలో పనులను చేపట్టుటకుగాను సదరు ప్రతిపాదనలను సింపబడిన చెక్ లిస్టులను జతపరచి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (INCAP) మరియు ఫైనాన్స్ (Expr.PW) డిపార్టుమెంట్ PPP సెల్ వారిచే ఆమోదము పొందవలసియున్నది.

పై విషయముపై తదుపరి చర్యలు తీసుకొనుటకు మరియు ఆర్థిక, సాంకేతిక, చట్టపరమైన లావాదేవీలు నిర్వహించుటకు కన్సల్టెంటును నియమించవలసినదిగా ది.17-12-12న ఈ కార్యాలయపు లేదా ద్వారా ఛైర్మన్, INCAP మరియు ప్రభుత్వ కార్యదర్శి వారిని కోరగా, రూ.1 కోటి లోపు ప్రాజెక్టు కాస్ట్ గల కన్సల్టెన్సీ ఫీజుపై 30% ప్రాసెసింగ్ ఫీజు మరియు రూ. కోటి పైబడిన ప్రాజెక్టు కాస్ట్ గల కన్సల్టెన్సీ ఫీజుపై 25% ప్రాసెసింగ్ ఫీజును INCAP వారికి చెల్లించుటకు ఆమోదము తెలియజేయవలసినదిగా కోరియున్నారు.

కావున ఛైర్మన్, INCAP వారు తెలియజేసిన విధముగా ట్రాన్సాక్షన్ అడ్వైజరీ కన్సల్టెన్సీ ఫీజు మరియు INCAP ప్రాసెసింగ్ ఫీజు చెల్లించుటకు స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఆఫీసు వారి సూచన చదవడమైనది.

(ఆర్.సి.వి 1-141496/2012)

5/1301- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో రోజుకు 500 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అగుచున్నది. వాటిని మూసి వుంచిన డంపర్ బిన్నులు, డంపర్ వెహికల్స్ ద్వారా చెత్తను సింగ్‌నగర్‌లోని ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌కు తరలించి పెద్ద టిప్పర్ల ద్వారా పాతపాడు శానిటరీ లాండ్ ఫిల్ వద్దకు తరలించుచున్నాము. విజయవాడ నగరపాలక సంస్థ JNNURM లోని MSW Project 9 Air tech. వాహనములు 4 జే.సి.బి.లు మరియు 12th Finance ద్వారా 3 బాబ్‌కాట్ వాహనములు కొనుగోలు చేసినాము. ఈ వాహనములకు సంబంధించి 18 మంది డ్రైవర్లు, సర్కిల్-7 కు సంబంధించిన సివిల్ వర్కులు చూచుటకు 2 వర్క్ ఇన్‌స్పెక్టర్లు మరియు 8 మంది మజ్దూర్లు అవసరము వున్నందు వలన వారికి 12 నెలల కాలమునకు జీతములు చెల్లించుటకు, రూ.34,67,000/-లు ఖర్చు అగుచున్నది. కావున పైన పేర్కొన్న సిబ్బంది మొత్తము 28 మందికి 12 నెలల కాలమునకు జీతములు చెల్లించుట కొరకు అగు ఖర్చు రూ.34,67,000/-లు నగరపాలక సంస్థ జనరల్ నిధుల నుండి మంజూరు చేయుటకు స్థాయీ సంఘము వారి చర్చనీయాంశము కొరకు వ్రాసిన ప్రియాంబులు ఆమోదము కొరకు ఉంచడమైనది (ఆర్.సి.వి 1-104477/13).

6/1302- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 ఇంజనీరింగ్ విభాగములో నీటి సరఫరా హెడ్ వాటర్ వర్క్సు నందు 16 యం.జి.డి., 11 యం.జి.డి., 8 యం.జి.డి., 5 యం.జి.డి., ప్లాంట్స్ నిర్వహణ మరియు హెడ్ వాటర్ వర్క్సు నందు పైపు లైను లీకేజీల మరమత్తులు మరియు నీటి సరఫరా నెట్ వర్కు నిర్వహణకు అవసరమైన శాశ్వత సిబ్బంది సరిపడా లేనందున, క్రింద తెలియజేయబడిన అవుట్ సోర్సింగ్ (కాంట్రాక్ట్) సిబ్బంది అవసరమై వున్నారు.

| | | | |
|---|---|---|---|
| హెడ్ వాటర్ వర్క్సు | - | స్కిల్డ్ లేబరు | - 27 |
| | | అన్-స్కిల్డ్ లేబరు | - 44 |
| | | మొత్తము : | 71 |

సదరు అవుట్ సోర్సింగ్ (కాంట్రాక్ట్) సిబ్బంది మొత్తము 71 మందిని 01-04-2013 నుండి 30-09-2013 వరకు అనగా 6 మాసములు ప్రస్తుతము పనిచేయు అవుట్ సోర్సింగ్ (కాంట్రాక్ట్) సిబ్బంది సేవలను పొడిగించుటకు మరియు వారి జీతభత్యములకు అగు వ్యయము రూ.36,65,000/-లు మంజూరు చేయుటకు మరియు సదరు వ్యయమును విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకు మరియు టెండర్లు పిలుచుటకు అనుమతులు కోరుతూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఇ6-115891/2013)

7/1303- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 ఇంజనీరింగ్ విభాగములో ఎ.ఇ.-1 వాటర్ సప్లై మరియు ఎ.ఇ.-2 వాటర్ సప్లై పరిధిలో గల 21 రిజర్వాయర్లు, 23 పంపింగ్ బూస్టర్ల నిర్వహణ మరియు 16 ఎలక్షన్ డివిజన్ పరిధిలో మంచి నీటి పైపులైన్లు లీకేజీల మరమత్తులు మరియు నీటి సరఫరా నెట్ వర్కు నిర్వహణకు అవసరమైన శాశ్వత సిబ్బంది సరిపడా లేనందున క్రింద తెలియజేయబడిన అవుట్ సోర్సింగ్ (కాంట్రాక్ట్) సిబ్బంది అవసరమై ఉన్నారు.

| | | | |
|---|---|---|---|
| ఎ.ఇ.-1 మరియు ఎ.ఇ.-2 వాటర్ సప్లై | - | స్కిల్డ్ లేబరు | - 04 |
| | | అన్-స్కిల్డ్ లేబరు | - 76 |
| | | మొత్తము : | 80 |

సదరు అవుట్ సోర్సింగ్ (కాంట్రాక్ట్) సిబ్బంది మొత్తము 80 మందిని 01-04-2013 నుండి 30-09-2013 వరకు అనగా 6 మాసములు ప్రస్తుతము పనిచేయు అవుట్ సోర్సింగ్ (కాంట్రాక్ట్) సిబ్బంది సేవలను పొడిగించుటకు మరియు వారి జీతభత్యములకు అగు వ్యయము రూ.38,65,000/-లు మంజూరు చేయుటకు మరియు సదరు వ్యయమును విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకు మరియు టెండర్లు పిలుచుటకు అనుమతులు కోరుతూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఇ6-115890/2013)

8/1304- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-3, అసిస్టెంటు ఇంజనీరింగ్-5 సెక్షను పరిధిలో నీటి సరఫరా, భూగర్భ మురుగు నీటి పారుదల సర్వీసుల నిర్వహణ మరియు మరమ్మత్తుల కొరకు ఈ క్రింది తెలిపిన విధముగా కాంట్రాక్టు వర్కర్ల సేవలు అవసరమై వున్నది.

| క్రమ సంఖ్య | సర్కిల్ నెం. | పని వివరము | 01.04.21013 నుండి 31.03.2014 వరకు | దినమునకు నిర్ణయించబడిన వేతనము Rs.Ps. | అంచనా మొత్తము Rs. |
|---|---|---|---|---|---|
| 1 | III | వాటర్ సప్లై అండ్ యు.జి.డి.వర్కర్లు (అన్-స్కిల్డ్) 330 దినములు | 49 మంది | 257.70 | 41,67,009.00 |
| 2 | | ఇ.యస్.ఐ.4.75% | | | 1,97,933.00 |
| 3 | | లేబర్ సెస్ 1% | | | 41,670.00 |
| 4 | | ప్రావిడెన్ట్ ఫండ్ 13.61% | | | 5,53,388.00 |
| | | | | | 49,60,000.00 |
| మొత్తం | | | | | Rs.49.60 Lakhs |

కావలసిన మొత్తము - రూ.49,60,000.00 = 49.60 లక్షలు.

పైన తెలుపబడిన కాంట్రాక్టు వర్కర్లు మంజూరు ది.31.03.2013 తేదితో ముగియుచున్నందున, నీటి సరఫరా మరియు భూగర్భ మురుగు నీటి పారుదల నిర్వహణ మరియు మరమ్మత్తుల కొరకు కాంట్రాక్టు వర్కర్ల వేతనములు 01.04.2013 నుండి 31.03.2014 వరకు సుమారు రూ.49.60 లక్షలు వ్యయము అగును. సదరు సర్వీసులు నిర్వహణకు వ్యయము రూ.49.60 లక్షలు మంజూరు చేయుటకు మరియు టెండర్లు పిలుచుటకు స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుచూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.E.E.5-105834/2013)

9/1305- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-3, అసిస్టెంటు ఇంజనీరింగ్ - 6 సెక్షను పరిధిలో నీటి సరఫరా, భూగర్భ మురుగు నీటి పారుదల సర్వీసులు నిర్వహణ మరియు మరమ్మత్తుల కొరకు ఈ క్రింది తెలిపిన విధముగా కాంట్రాక్టు వర్కర్ల సేవలు అవసరమై వున్నది.

| క్రమ సంఖ్య | సర్కిల్ నెం. | పని వివరము | 01.04.21013 నుండి 31.03.2014 వరకు | దినమునకు నిర్ణయించబడిన వేతనము Rs.Ps. | అంచనా మొత్తము Rs. |
|---|---|---|---|---|---|
| 1 | III | వాటర్ సప్లై అండ్ యు.జి.డి.వర్కర్లు (అన్-స్కిల్డ్) 330 దినములు | 49 మంది | 257.70 | 41,67,009.00 |
| 2 | | ఇ.యస్.ఐ.4.75% | | | 1,97,933.00 |
| 3 | | లేబర్ సెస్ 1% | | | 41,670.00 |
| 4 | | ప్రావిడెన్ట్ ఫండ్ 13.61% | | | 5,53,388.00 |
| | | | | | 49,60,000.00 |
| మొత్తం | | | | | Rs.49.60 Lakhs |

కావలసిన మొత్తము - రూ.49,60,000.00 = 49.60 లక్షలు.

పైన తెలుపబడిన కాంట్రాక్టు వర్కర్లు మంజూరు ది.31.03.2013 తేదితో ముగియుచున్నందున, నీటి సరఫరా మరియు భూగర్భ మురుగు నీటి పారుదల నిర్వహణ మరియు మరమ్మత్తుల కొరకు కాంట్రాక్టు వర్కర్ల వేతనములు 01.04.2013 నుండి 31.03.2014 వరకు సుమారు రూ.49.60 లక్షలు వ్యయము అగును. సదరు సర్వీసులు నిర్వహణకు వ్యయము రూ.49.60 లక్షలు మంజూరు చేయుటకు మరియు టెండర్లు పిలుచుటకు స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుచూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.E.E.6-105835/2013)

10/1306- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-3 పరిధిలో నీటి సరఫరా కొరకు 19 పంపు హౌసులను, భూగర్భ మురుగు నీటి పారుదల కొరకు 10 పంపింగు స్టేషనుల నిర్వహణ మరియు మరమ్మత్తుల కొరకు ఈ క్రింది తెలిపిన విధముగా కాంట్రాక్టు వర్కర్ల సేవలు వినియోగించుకొనుచున్నాము.

| క్రమ సంఖ్య | సర్కిల్ నెం. | పని వివరము | 01.04.21013 నుండి 31.03.2014 వరకు | దినమునకు నిర్ణయించబడిన వేతనము Rs.Ps. | అంచనా మొత్తము Rs. |
|---|---|---|---|---|---|
| 1 | III | వాటర్ సప్లై అండ్ యు.జి.డి. పంపు హౌసులు ఆపరేషన్ అండ్ మెయింటనెన్స్ కొరకు (అన్-స్కిల్డ్) వర్కర్లు 330 దినములు | 36 మంది | 257.70 | 30,61,476.00 |
| 2 | | ఎలక్ట్రీషియన్స్ (స్కిల్డ్) 330 దినములు | 11 మంది | 317.30 | 11,51,799.00 |
| 3 | | ఇ.యస్.ఐ.4.75% | | | 2,00,131.00 |
| 4 | | లేబర్ సెస్ 1% | | | 42,133.00 |
| 5 | | ప్రావిడెన్ట్ ఫండ్ 13.61% | | | 5,30,462.00 |
| | | | | | 49,86,000.00 |
| | | మొత్తం | | | Rs.49.86 Lskhs |

కావలసిన మొత్తము - రూ.49,86,000.00 = 49.86 లక్షలు.

పైన తెలుపబడిన కాంట్రాక్టు వర్కర్ల మంజూరు ది.31.03.2013 తేది నాటికి ముగియుచున్నది. నీటి సరఫరా మరియు భూగర్భ మురుగు నీటి పారుదల నిర్వహణ కొరకు కాంట్రాక్టు వర్కర్ల వేతనములు 01.04.2013 నుండి 31.03.2014 వరకు సుమారు రూ.49.86 లక్షలు వ్యయము అగును. సదరు సర్వీసుల నిర్వహణకు వ్యయము

రూ.49.86 లక్షలు మంజూరు చేయుటకు మరియు టెండర్లు పిలుచుటకు స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుచూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.E.E.3-105837/2013)

11/1307- సర్కిల్-2 పరిధిలో ఎ.ఇ.-4 నీటిసరఫరా, భూగర్భ మురుగు నీటి పారుదల సర్వీసుల, నిర్వహణ కొరకు స్థాయి సంఘము వారు మంజూరు చేసిన కాలము 31.03.2013 తో ముగియనున్నది. కనుక ఎస్.ఇ-2 వారి సూచన మేరకు ఏప్రిల్ 2013 నుండి నవంబర్ 2013 వరకు అంచనా తయారుచేసి అమోదం కొరకు ఉంచడమైనది.

సర్కిల్-2 పరిధిలో జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం. పథకంలో అనేక మంచినీటి రిజర్వాయర్లు పైపులైన్లు, భూగర్భ మురుగునీటి పారుదల, పైపులైన్లు ఏర్పాటు చేయడమైనది. ఈ రిజర్వాయర్ల నందు 3 షిఫ్టులలో సిబ్బందిని నియమించుటకు మరియు పైపులు రిపేరు చేయుటకు సిబ్బంది కావలసియున్నది. కావున సర్కిల్-2 పరిధిలోని మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల నిర్వహణ కొరకు ఈక్రింది విధముగా కాంట్రాక్ట్ వర్కర్ల సేవలు అవసరమై ఉన్నది.

| క్రమ సంఖ్య | పని వివరము | కాంట్రాక్ట్ లేబర్ సంఖ్య | రోజులు | రేటు | సంవత్సరమునకు మొత్తము |
|---|---|---|---|---|---|
| 1 | స్కిల్డ్ | 1 | 208 | 317.30 | 65998.40 |
| 2 | అన్ స్కిల్డ్ | 71 | 208 | 257.70 | 3805713.60 |
| **మొత్తము** | | **72** | | | **3871712.00** |
| ఇ.యస్.ఐ. నిమిత్తము @ 4.75% | | | | | 183906.32 |
| ఇ.పి.ఎఫ్. నిమిత్తము @ 13.61% | | | | | 509558.40 |
| లేబర్ సెస్ @ 1% | | | | | 38717.12 |
| **మొత్తము** | | | | | **4603893.84** |

8 నెలలకు కావలసిన మొత్తము రూ. **46,03,893.84** రూ. 46.04 లక్షలు.

సర్కిల్ - 2 పరిధిలో ఎ.ఇ.-4 నీటి సరఫరా, భూగర్భమురుగునీటి పారుదల, నిర్వహణ కొరకు 71 నెం.ల మజ్దూర్లు, 1 నెం. స్కిల్డ్ కాంట్రాక్టు వర్కర్ల సేవలు వినియోగించుటకు గాను వారి వేతనములు ఏప్రిల్ 2013 నుండి నవంబరు 2013 వరకు 8 నెలలకు సుమారు రూ. 46.04 లక్షలు వ్యయము అగును. సదరు సర్వీసులు నిర్వహణకు అగు వ్యయము రూ. 46.04 లక్షలు మంజూరు చేయుటకు మరియు కార్మికులకు నిర్ణయించబడిన కనీస వేతనం అమలు చేయునట్లు స్థాయీసంఘము వారి ఆమోదము కోరుచూ స్థాయీసంఘమువారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఇ11-116423 / 2013)

12/1308- సర్కిల్-2 పరిధిలో ఎ.ఇ.-3 నీటిసరఫరా, భూగర్భ మురుగు నీటి పారుదల సర్వీసుల, మరియు డ్రనేజి పంపింగ్ స్టేషన్ల (AE-3 (Ele) నిర్వహణ కొరకు స్థాయి సంఘము వారు మంజూరు చేసిన కాలము 31.03.2013 తో ముగియనున్నది. కనుక ఎస్.ఇ-2 వారి సూచన మేరకు ఏప్రిల్ 2013 నుండి నవంబరు 2013 వరకు అంచనా తయారుచేసి అమోదం కొరకు ఉంచడమైనది.

సర్కిల్-2 పరిధిలో జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం. పథకంలో అనేక మంచినీటి రిజర్వాయర్లు పైపులైన్లు, భూగర్భ మురుగునీటి పారుదల, పైపులైన్లు ఏర్పాటు చేయడమైనది. ఈ రిజర్వాయర్ల నందు 3 షిఫ్టులలో సిబ్బందిని నియమించుటకు మరియు పైపులు రిపేరు చేయుటకు సిబ్బంది కావలసియున్నది. కావున సర్కిల్-2 పరిధిలోని మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల నిర్వహణ కొరకు మరియు సివిల్ వర్కు ఇన్స్పెక్టర్లు ఈక్రింది విధముగా కాంట్రాక్ట్ వర్కర్ల సేవలు

అవసరమై ఉన్నది.

| క్రమ సంఖ్య | పని వివరము | కాంట్రాక్ట్ లేబర్ సంఖ్య | రోజులు | రేటు | సంవత్సరమునకు మొత్తము |
|---|---|---|---|---|---|
| 1 | స్కిల్డ్ | 3 | 208 | 317.30 | 197995.20 |
| 2 | అన్ స్కిల్డ్ | 68 | 208 | 257.70 | 3644908.80 |
| 3 | డిప్లొమా | 1 | 208 | 365.40 | 76003.20 |
| | **మొత్తము** | 72 | | | **3918907.20** |
| | ఇ.యస్.ఐ. నిమిత్తము @ 4.75% | | | | 186148.09 |
| | ఇ.పి.ఎఫ్. నిమిత్తము @ 13.61% | | | | 509558.40 |
| | లేబర్ సెస్ @ 1% | | | | 39189.07 |
| | **మొత్తము** | | | | **4653802.76** |

6 నెలలకు కావలసిన మొత్తము రూ. **46,53,802.76** రూ. 46.54 లక్షలు.

సర్కిల్ - 2 పరిధిలో ఎ.ఇ.-3 నీటి సరఫరా, భూగర్భమురుగునీటి పారుదల, మరియు డ్రనేజి పంపింగ్ స్టేషన్‌ల నిర్వహణ కొరకు 68 నెం.ల మజ్దూర్లు, 3 నెం. స్కిల్డ్ కాంట్రాక్టు వర్కర్ల సేవలు వినియోగించుటకు గాను వారి వేతనములు ఏప్రిల్ 2013 నుండి నవంబరు 2013 వరకు 8 నెలలకు సుమారు రూ. 46.54 లక్షలు వ్యయము అగును. సదరు సర్వీసులు నిర్వహణకు అగు వ్యయము రూ. 46.54 లక్షలు మంజూరు చేయుటకు మరియు కార్మికులకు నిర్ణయించబడిన కనీస వేతనం అమలు చేయునట్లు స్థాయీసంఘము వారి ఆమోదము కోరుచూ స్థాయీసంఘమువారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఇ11-116422 / 2013)

13/1309- ఎ.పి.అర్బన్ హెల్త్ సెంటర్సు కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్, ఎ.పి. హెల్త్ & మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ మరియు వి.యం.సి ఎంప్లాయిస్ యూనియన్ వార్లు అర్బన్ హెల్త్ సెంటర్సు మరియు మెటర్నిటి సెంటర్లలో పనిచేయుచున్న వైద్యా సిబ్బందికి. కమీషనర్, హెల్త్ & ఫ్యామిలి వెల్ఫేర్, డిపార్టుమెంటు, హైదారాబాదు వారు జారీ చేసిన ఉత్తర్వులు నెం.4082/USP-A/2012, dt.13.12.2012 ప్రకారము మరియు G.O.Ms. No.3, dt.12.01.2010 ప్రకారము జీతములు చెల్లించవలసినదిగా తమ అర్జీలలో కోరియున్నారు.

**పట్టణ ఆరోగ్య కేంద్రములు మరియు మాతా శిశు సంరక్షణ నిర్వహణ**

| వరుస నెం. | వైద్య ఆరోగ్య కేంద్రము | సంఖ్య | నిర్వహణ విధానము | సేవ స్వభాము | వివరములు |
|---|---|---|---|---|---|
| 1 | పట్టణ ఆరోగ్య కేంద్రములు | 17 | స్వచ్ఛంధ సేవ సంస్థలు | ప్రాథమిక ఆరోగ్య కేంద్రము | యాక్టివ్ సర్వేలెన్స్, జ్వరములు సర్వే, కమ్యూనిటి చికిత్స |
| 2 | మాతా శిశు సంరక్షణా కేంద్రములు | 2 | కాంట్రాక్ట్ పద్ధతిలో | మాతా శిశు సంరక్షణా | గర్భిణి మరియు ప్రసూతి సేవలు |
| 3 | రిఫరల్ ఆసుపత్రులు | 3 | కాంట్రాక్ట్ పద్ధతిలో | ఆసుపత్రులలో ఇన్‌పేషంట్ కేర్ | జ్వరముల అడ్మిషన్‌లు అనగా మలేరియా, డెంగ్యూ మరియు వైరల్ జ్వరములు, వైద్యము మరియు లేబరేటరి పరీక్షలు |

ప్రప్రధమముగా పట్టణా ఆరోగ్య కేంద్రములకు కౌన్సిల్ తీర్మానము నెం.329, తేది.28.12.2007 ప్రకారము జీతములను జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుట జరుగుచున్నది. అ తదుపరి గవర్నమెంటు వారి జి.ఓ.యం ఎస్ నెం.94, ది.28.04.2010, ఆంధ్రప్రదేశ్ హెల్త్ మెడికల్ & ఫ్యామిలి వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ప్రకారము పెంచిన జీతములు యిచ్చుట జరుగుచున్నది.

తదుపరి మాతా శిశు కేంద్రములు మరియు రిఫరల్ ఆసుపత్రులలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేయుచున్న ఉద్యోగులకు మొదట కార్పోరేషన్ వారు నిర్ణయించిన జీతములు యిచ్చుచుండగా, ఆ

జీతము చాలుటలేదని పలుమార్లు కమీషనరు వారి దృష్టికి స్థాయీ సంఘము వారి దృష్టికి తెచ్చిన మీదట వారి జీతములను జి.ఓ.యం.ఎస్. నెం.217, ది.26.02.2001, ఆంధ్రప్రదేశ్ హెల్త్ మెడికల్ & ఫ్యామిలి వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌ను అనుసరించి స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.234, తేది.04.3.2011 ప్రకారము పెంచబడిన నెలవారి జీతములను చెల్లించుట జరుగుచున్నది.

పైన తెల్పబడిన 3 యూనియన్‌లను వారి యొక్క అర్జీలలో కమీషనర్, హెల్త్ & ఫ్యామిలి వెల్ఫేర్ డిపార్టుమెంటు, హైదారాబాదు వారి ఉత్తర్వుల నెం.4082/USP-A/2012, dt.13.12.2012 ప్రకారము పెంచిన జీతముల వివరములు:

| Sl. No. | DESIGNA-TIONS | No. of STAFF WORK-ING | PRESENT WAGES G.O.Ms.No.94 OF CFW Rs. per Month | | ENHANCEMENT WAGES (PROCEEDINGS 4082/USP-A/2012) | | TOTAL DIFFEREN-CE PER MONTH Rs. |
|---|---|---|---|---|---|---|---|
| | | | Per Each | Total Amount | Per Each | Total Amount | |
| 1 | 2 | 3 | 4 | (3x4) 5 | 6 | (3x6) 7 | (7-5) 8 |
| 1 | Medical Officers | 13 | 11,000/- | 1,43,000/- | 18,000/- | 2,34,000/- | 91,000/- |
| | | 4 | 20,000/- | 80,000/- | 20,000/- | 80,000/- | NIL |
| 2 | ANMs | 34 | 4,500/- | 1,53,000/- | 10,000/- | 3,40,000/- | 1,87,000/- |
| 3 | Community Organizers | 17 | 4,000/- | 68,000/- | 9,000/- | 1,53,000/- | 85,000/- |
| 4 | Asst Staff | 34 | 3,000/- | 1,02,000/- | 4,900/- | 1,66,600/- | 64,600/- |
| **Grand Total** | | | | **5,46,000/-** | | **9,73,600/-** | **4,27,600/-** |

కాంట్రాక్ట్ పద్ధతిపై మున్సిపల్ మెటర్నిటీ సెంటర్స్‌లలో పనిచేయుచున్న వైద్య సిబ్బందికి G.O.Ms. No.3, dt.12.01.2011 మినిమం స్కేల్ ప్రకారము పెంచిన జీతముల వివరములను ఈ క్రింద తెలియజేయుటమైనది.

| **Sl. No.** | **DESIGNA-TIONS** | **No. of STAFF WORK -ING** | **PRESENT WAGES Rs. per Month (G.O.No.217)** | | **ENHANCEMENT WAGES PER MONTH (G.O.Ms.No.3)** | | **TOTAL DIFFER-ENCE PER MONTH Rs.** |
|---|---|---|---|---|---|---|---|
| | | | **Per Each Rs.** | **Total Amount Rs.** | **Per Each Rs.** | **Total Amount Rs.** | |
| 1 | 2 | 3 | 4 | (3x4) 5 | 6 | (3x6) 7 | (7-5) 8 |
| 1 | Medical Officers | 5 | 20,000/- | 1,00,000/- | | 1,00,000/- | |
| | | 1 | 25,000/- | 25,000/- | | 25,000/- | |
| | | 1 | 30,000/- | 30,000/- | | 30,000/- | |
| | | 2 | 7,000/- | 14,000/- | | 14,000/- | |
| 2 | Staff Nurses | 3 | 6,700/- | 20,100/- | 12,910/- | 38,730/- | 18,630/- |
| 3 | Health Asst | 2 | 5,200/- | 10,400/- | 9,200/- | 18,400/- | 8,000/- |
| 4 | Lab Tech | 1 | 5,500/- | 5,500/- | 10,900/- | 10,900/- | 5,400/- |
| 5 | Lab Attendant | 4 | 3,900/- | 15,600/- | 8,440/- | 33,600/- | 18,000/- |
| 6 | Theater Asst | 1 | 3,900/- | 3,900/- | 6,700/- | 6,700/- | 2,800/- |
| 7 | Ayah | 2 | 3,900/- | 7,800/- | 6,700/- | 13,400/- | 5,600/- |
| **Grand Total** | | | | **2,32,300/-** | | **2,90,730/-** | **58,430/-** |

ప్రస్తుతము నగరపాలక సంస్థ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా 17 అర్బన్ సెంటర్లను కమీషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వారిచే నిర్వహణ బాధ్యత చేపట్టి పెరిగిన జీతములను యివ్వవలసినదిగా లేఖ వ్రాయుట జరిగినది.

తదుపరి మాతా శిశు సంరక్షణ కేంద్రములలో పనిచేయుచున్న కాంట్రాక్టు సిబ్బందిని కార్పోరేషన్ వారే నిర్వహించుట వలన వారి జీతము పెంపుదలపై తగు నిర్ణయము తీసుకొనవలసినదిగా స్థాయీ సంఘము వారి ముందు ఉంచబడిన ఆఫీసు సూచన చదవటమైనది. (Rc.F1-106862/2013)

14/1310- విజయవాడ నగరపాలక సంస్థచే శాశ్వత ప్రాతిపదికన నడపబడుచున్న మాతా శిశు సంరక్షణ కేంద్రములు-(2) మరియు రిఫరల్ ఆసుపత్రులు-(3) 1. కొత్తపేట, 2. రామరాజ్య నగర్, 3. రాజీవ్ నగర్, 4. రాణిగారి తోట మరియు 5. కృష్ణలంకలలో విస్తృత సేవలు అందించుటకుగాను ఈ క్రింద తెలిపిన 22 మంది సిబ్బందిని కాంట్రాక్ట్ పద్ధతిపై వేర్వేరు ఉత్తర్వుల నందు నియమించుట జరిగినది మరియు వీరిని ప్రతి సంవత్సరము స్థాయీ సంఘము వారి అనుమతితో కొనసాగించుట జరుగుచున్నది.

| | |
|---|---|
| 1. వైద్యులు | 7 |
| 2. డెంటిస్టులు | 2 |
| 3. స్టాఫ్ నర్సులు | 3 |
| 4. హెల్త్ ఆసిస్టెంట్లు | 2 |
| 5. ల్యాబ్ టెక్నిషియన్ | 1 |
| 6. థియేటర్ అసిస్టెంటు | 1 |
| 7. ఆయాలు | 2 |
| 8. ల్యాబ్ అటెండెంట్లు | 4 |
| మొత్తం | 22 |

చివరిసారిగా పై వారికి ది.01.01.2012 నుండి ది.31.12.2012 తేది వరకు నెం.938, ది.12.06.2012 తేది గల స్థాయీ సంఘము వారి తీర్మానము ప్రకారము కాంట్రాక్ట్ కాలమును పొడిగించబడ్డమైనది.

కాంట్రాక్ట్ సిబ్బంది యొక్క అవసరములు ఉన్నందున వారి యొక్క కాంట్రాక్ట్ కాలమును ఒక్క సంవత్సరముపాటు అనగా ది.01.01.2013 నుండి ది.31.12.2013 తేది వరకు పొడిగించుటకు, అందుకు సంవత్సరమునకు అగు వ్యయము రూ.27,87,600/- రూపాయలను 2013-14 సంవత్సరము బడ్జెట్‌లో కాంట్రాక్ట్ సిబ్బంది వేతనముల క్రింద చూపబడిన రూ.2,20,00,000/- ప్రొవిజన్ నుండి చెల్లించుటకును మరియు జనవరి మరియు ఫిబ్రవరి (నెలలకు వేతనముల క్రింద వారికి రూ.3,13,042/- చెల్లించిన ఆఫీసు వారి చర్యను ర్యాటిఫై చేయవలసినదిగా కోరుచున్న ఆఫీసు సూచనను చదవబడ్డమైనది. (Rc.F1-160439/10)

15/1311- విజయవాడ నగరపాలక సంస్థలో ప్రస్తుతం ఉన్న Computer అప్లికేషన్స్, Modules ఆఫీసు అవసరములకు కావలసిన విధముగా వినియోగించుకొనుటకు / మార్పు చేసుకొనుటకు మరియు Development చేయుటకు, వాటిని GIS/MIS Software కు అనుసంధానించుటకు, జె.యన్.యన్.యు.ఆర్.యం. స్కీమ్ ద్వారా చేపట్టవలసిన పథకముల అమలుకు కావలసిన Modules Development చేయుటకు అనుభవము గల System Analyst / Sr.Software Engineer అవసరము ఉన్న కారణముగా స్థాయి సంఘము తీర్మానము నెం.836, ది.24.04.2012 ప్రకారము శ్రీ లియఖత్ ఆలీ అహమ్మద్ షేక్ గారిని, నెలకు రూ.32,500లు రెమ్యూనరేషన్ చెల్లించుటకు కాంట్రాక్టు పద్ధతిపై విజయవాడ నగరపాలక సంస్థ నందు Sr.Software Engineer గా ఒక సంవత్సరముపాటు అనగా ది.16.04.2012 నుండి 15.04.2013 వరకు అనుమతించడమైనది.

సదరు Sr.Software Engineer గారి సేవలు ఆఫీసునకు అత్యంత ఆవస్యకతతో కూడుకొని వున్న కారణముగా శ్రీలియఖత్ ఆలీ అహమ్మద్ షేక్ గారి యొక్క కాంట్రాక్టు పిరియడ్ ఆయన అభ్యర్థనమేర ది.16.01.2013 నుండి ది.15.04.2014 వరకు మరొక సంవత్సరము పాటు పూర్వపు నిబంధనలకు లోబడి పొడిగించుటకు మరియు వారికి ప్రస్తుతము చెల్లించుచున్న రెమ్యూనరేషన్ నెల ఒకటికి రూ.32,500/-ల పై 20% పెంచి రూ.39,000/- చెల్లించు ప్రాతిపదికన

వారి సేవలను మరియొక సంవత్సరముపాటు పొడిగించుటకుగాను స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు వుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది. (ఆర్.సి.సి6-25308/02).

16/1312- శ్రీ యన్.వి.వసంతరావు, ఫౌంటెన్ క్లీనరు వారు ది.22-11-2012న గల అర్జీనందు వారికి "Diagnosis of Chronic Kidney disease on maintenance Heamodialysis, HYPERTENSION, DIABETES MELLITUS TYPE-II, OLD CEREBRO VASCULAR ACCIDENT" చికిత్స నిమిత్తము లతా సూపర్ స్పెషాలిటీస్, విజయవాడ నందు ది.20-04-2012 నుండి ది.07-11-2012 వరకు హాస్పటల్ నందు ట్రీట్‌మెంట్ చేయించుకున్నట్లు తెలియపర్చుచూ, సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.85,005/- రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము డైరక్టరు ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషను, హైదరాబాదు వారికి పంపగా, డైరక్టరు ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషను, హైదరాబాదు వారు వారి యొక్క లేఖ యల్.డిస్.నెం.61090(1)MA-A/2012, Dt.22-01-2013 నందు శ్రీ యన్.వి.వసంతరావు, ఫౌంటెన్ క్లీనరుకు రూ.79,105/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్. నెం.74, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005 ననుసరించి సిఫార్సు చేసినారు.

కనుక, డైరక్టరు ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషను, హైదరాబాదు వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.79,105/-లను (డెబ్బది తొమ్మిది వేల నూట ఐదు రూపాయిలు మాత్రమే) మెడికల్ రియింబర్సుమెంటు క్రింద శ్రీ యన్.వి. వసంతరావు, ఫౌంటెన్ క్లీనరు వారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C3-156945/2012).

17/1313- శ్రీ టి.రామారావు, రిటైర్డ్ డ్రైవర్ నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు ది.29-11-2012 నుండి ది.05-12-2012 వరకు తను ట్రీట్‌మెంటు నిమిత్తము డాక్టర్ రమేష్ కార్డియాక్ మరియు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రైవేట్ లిమిటెడ్ విజయవాడ నందు ఇన్‌పేషంటుగా చేరి "CAD-SOB Class IV, Accelerted Hypertension, Chronic Renal Failure COPD Good LV Systolic Function, Hypretention, Diabetes Mellitus" ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.49,263/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు. తదుపరి శ్రీమతి టి.అనసూయమ్మ వారి భర్త గారైన శ్రీ టి.రామారావు, రిటైర్డ్ డ్రైవర్ ది:06-01-2013న అనారోగ్యంతో మరణించినారని తెలియపరచటం జరిగింది.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ ఆర్‌సి.నెం.128/MR/G6/G6-II/12, ది:04-04-2013 నందు శ్రీ టి.రామారావు, రిటైర్డ్ డ్రైవర్, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.36,713/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్. నెం.74, హెచ్.యం. & F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం.యస్. నెం.180, హెచ్.యం. అండ్ యఫ్.డబ్ల్యు.(K1) డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం.

యస్.నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, డి.9-4-2007ల ననుసరించి చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

కనుక సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్కృటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.36,713/-లను (ముప్పై ఆరు వేల ఏడు వందల పదమూడు రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీమతి టి.అనసూయమ్మ W/o లేటు టి.రామారావు, రిటైర్డ్ డ్రైవర్ విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ వచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C11-162322/2012)

18/1314- శ్రీ ఎ.సింహాద్రి, రిటైర్డ్ అసిస్టెంట్ ఇంజనీర్ నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు డి.13-02-2011 నుండి డి.20-12-2011 వరకు తను ట్రీట్‌మెంటు నిమిత్తము Dr.శ్రీధర్ ఇంటర్‌నేషనల్ డెంటల్ ఆసుపత్రి & రీసెర్చి సెంటర్, విజయవాడ నందు ఇన్‌పేషంటుగా చేరి "Root Canal treatment and Metal ceramic crown irt 37,46 and Flap Surgery with bone grafting" ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.13,350/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

